# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 22 సెప్టెంబరు , 2026 | పేజీలు : 7





వివరాలు మెయిన్‌లో

**ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన ప్రజా సమస్యల పరిష్కారం కావడం లేదు**

# రూ.20.30 కోట్లతో కోదాడ-హుజూర్‌నగర్

# బస్‌స్టేషన్లకు మహర్దశ

కోదాడ ఆధునిక బస్‌స్టేషన్‌కు రూ.16.80 కోట్లు

హుజూర్‌నగర్ బస్‌స్టేషన్ పునరుద్దరణకు రూ.3.50 కోట్లు

మంత్రి ఉత్తమ్ కృషితో ప్రజా రవాణాకు కొత్త సొబగులు

నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ/హుజూర్‌నగర్:** మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక కృషితో కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో ప్రజా రవాణా వ్యవస్థ సరికొత్త రూపు సంతరించుకోనుంది. కోదాడలో ఆధునాతన బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ.16.80 కోట్లు, హుజూర్‌నగర్ బస్‌స్టేషన్ పునరుద్దరణ ఆధునికీకరణకు రూ.3.50 కోట్లు కలిపి మొత్తం 20.30 కోట్లతో రెండు ప్రధాన రవాణా కేంద్రాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు బస్‌స్టేషన్ల నిర్మాణ ప్రణాళికలు, ప్రయాణికులకు కల్పించాల్సిన వసతులు, పనుల పురోగతిపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రతిపాదిత నమూనాలను పరిశీలించిన ఆయన, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని టిజిఎస్ ఆర్టీసీ అధికారులకు అదేశించారు. కీలక రవాణా కూడలిగా ఉన్న కోదాడలో ఐదు ఎకరాల విస్తీరణంలో ఆధునిక బస్‌స్టేషన్‌ను నిర్మించనున్నారు. సుమారు 65,700 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన రెండు అంతస్తుల ప్రధాన టెర్మినల్ భవనం ఈ ప్రణాళికలో భాగంగా ఉండనుంది. విశాలమైన బస్ బేలు, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంగణం, క్రమబద్ధమైన బస్ డ్రైవ్‌వేలు, కార్లు, ద్విచక్ర వాహనాలు, టాక్సీలు ఆటోలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించనున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ పాయింట్లు, వేర్వేరు ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, భద్రత క్యాబిన్లు, సెన్సర్ బారికేడ్లు, పచ్చదనంతో కూడిన ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికుల సౌకర్యాలతో పాటు సిబ్బంది విశ్రాంతిగదులు, పరిపాలన విభాగాలు, శిక్షణ గది వంటి వసతులు కూడా అందుబాటులోకి రానున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య సముదాయం, రెస్టారెంట్, హోటల్ ఏర్పాటుకు ప్రత్యేక స్థలాలను ప్రతిపాదించారు. హుజూర్‌నగర్ బస్‌స్టేషన్‌ను రూ.3.50 కోట్లతో ఆధునికంగా పునరుద్ధరించనున్నారు. ప్రతిపాదిత నమూన ప్రకారం సుమారు రెండు ఎకరాల పరిధిలో 28,392 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంలో రెండు అంతస్తుల టెర్మినల్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోదాడహుజూర్‌నగర్ ప్రజలకు సురక్షితమన సౌకర్యవంతమైన, ప్రయాణ వసతులు కల్పించడమే మా లక్ష్యమన్నారు. కోదాడహుజూర్‌నగర్ బస్‌స్టేషన్ల అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు లభించడంతో పాటు పట్టణాల రూపురేఖలు మారుతాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నిర్మాణ సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, టిజిఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, చీఫ్ ఇంజనీర్ కవిత పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం గణేష్ నిమజ్జనాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు మిని ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా ఎస్‌పి కె. నరసింహ, మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్షాదితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, పారిశుద్ధ్యం, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటిలు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, ఆర్‌డిఓ వేణుమాధవరావు, డిఎస్‌పి ప్రసన్న కుమార్, పట్టణ, రూరల్ సిఐలు వెంకటయ్య, రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, ఫైర్ ఎస్‌ఐ జానయ్య, ఉత్సవ కమిటి అధ్యక్షుడు అనంతుల కృపాకర్ పాల్గొన్నారు.

స్వచ్ఛత పట్ల ప్రజల్లో స్వచ్ఛంద భాగస్వామ్యం, సామూహిక బాధ్యత, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. స్వచ్ఛత ఈ సేవ 2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అధికారికంగా విడుదల చేసి మాట్లాడారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 02 అక్టోబర్ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయితీల భాగస్వామ్యంతో నిర్వహించాలన్నారు. 1. క్లీన్‌లీనెస్ టార్గెట్ యూనిట్స్, ప్రజాప్రదేశాల రూపాంతరం, 2. స్వచ్ఛ పాఠశాల యువ ఫర్ స్వచ్ఛత, 3. సఫాయిమిత్ర సురక్షాఏవం సమ్మాన్ శిభిరం, 4. స్వచ్ఛత కోసం జన భాగస్వామ్యం, 5. స్వచ్ఛతా సే సమృద్ధి లాంటి ప్రధాన కార్యక్రమాల ద్వార అవగాహన కల్పించాలన్నారు.



## రైతులకు పంటలను దూరం చేస్తున్న పాపం కాంగ్రెస్ దే

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** రైతులకు పంటలను దూరం చేస్తున్న పాపం కాంగ్రెస్‌దేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నూర్జహాన్‌పేట, గూడెపుకుంట తండ గ్రామాల్లో ఎండిన పంట పొలాలను సందర్శించి రైతులతో ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చీదెళ్ల సబ్ స్టేషన్‌లో లాగ్‌బుక్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసినా వందల ఎకరాలు ఎండిపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలం పరిస్థితి చూసే రైతులు సగం పొలాలే నాటుపెట్టుకున్నారు. అందులోనూ సగం పైనే పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చంధంగా ఈ ప్రభుత్వ పాలన తీరు ఉందని మండిపడ్డారు. నీళ్లు, కరెంటు పుష్కలంగా ఉన్నా పంటలు ఎండబెడుతుంద్రని విమర్శించారు. ఉన్న కరెంటును సరిగ్గా ఇవ్వలేక మోటార్లు కాలిపోయే దుస్థితి నెలకొల్పాన్నారు. రైతుల పట్ల రేవంత్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. .24 గంటలు కరెంటు ఇవ్వడానికి అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ఇప్పుడు స్విచ్ ఆన్ చేసినా నీళ్లు సరిపడా ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పంటలకు నీళ్లు, కరెంట్‌పై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం పైన, రైతుల పక్షాన బిఆర్‌ఎస్ పోరాటం తప్పదని హెచ్చరించారు.

## నేలపట్ల చేనేత సంఘం అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ చేనేత సహకార సంఘం చైర్మన్ ఎన్నికను నిర్వహించాలని డైరెక్టర్లు తడక పారిజాత,పిల్లలమర్రి కిరణ్,గంజి శ్రీనివాస్,తడక కోటేశ్వర్ లు కోరారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ అడిషనల్ రిజిస్ట్రార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలపట్ల చేనేత సంఘం ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నా వారు పోటీకి అనర్హులు,కానీ పిల్లలమర్రి శ్రీనివాస్ నిబంధనలకు విరుద్ధంగా డైరెక్టర్‌గా పోటీ చేయడంతో పాటు చైర్మన్‌గా ఎన్నికయ్యారని తెలిపారు.ఈ ఎన్నికపై తగిన ఆధారాలతో కోఆపరేటివ్ ట్రిబ్యూనల్ కోర్టును ఆశ్రయించగా విచారణ జరిపి పిల్లలమర్రి శ్రీనివాస్ డైరెక్టర్ ఎన్నిక , చైర్మన్ ఎన్నికపై 05.08.26న స్టే ఇచ్చిందన్నారు. దీనిపై శ్రీనివాస్ తరుపున న్యాయవాది వాదనలు వినిపించారు.అనంతరం 15.09.26న ట్రిబ్యూనల్ కో ర్టు తుది తీర్పునిస్తూ 05.08.26 ఇచ్చిన స్టేను పూర్తి స్థా యిలో అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పిల్లలమర్రి శ్రీనివాస్ డైరెక్టర్‌గా,చైర్మన్‌పై పూర్తిస్థాయి స్టేతో పదవి కొల్పోవడం జరిగింది.చైర్మన్ పదవి ఖాళీ ఏర్పడినందున తిరిగి చైర్మన్ ఎన్నికను నిర్వహించాలని కోరినట్లు తెలిపారు.

## కబడ్డీలో చింతలపాలెంకు ద్వితీయ స్థానం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** గరిడేపల్లి మండలంలో నిర్వహించిన హుజూర్‌నగర్ నియోజక వర్గ స్థాయి అండర్ 17 బాలుర కబడ్డీ క్రీడా పోటీల్లో చింతల పాలెం మండల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాలెంలో విజయం సాధించిన క్రీడాకారులను మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ అభినందించి, మెడల్స్‌తో సత్కరించారు. క్రీడాకారులు రాబోయే రోజుల్లో మరింత కష్టపడి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు ఉస్మాన్ షేక్, ఇందిరాల క్రాంతి కుమార్, షేక్ రియాజ్, వీరభద్రంలను అభినందించారు. కోచ్‌లుగా వ్యవహరించిన నరసింహారెడ్డి, కార్తీక్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఆరు దరఖాస్తులు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఆరు దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 3, పంచాయతీరాజ్‌కు 1, విద్యుత్ శాఖకు 1, అర్అండ్‌బి శాఖకు సంబంధించి 1 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నాగరాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెక్కుల అందజేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ చిల్లాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మెరుగు పెద్ద సాయిలు పదహారు వేలు, ధోటి బిక్షమయ్య కు ఇరవై వేయిల రూపాయలు,పెట్టుగల యాదయ్య , 25వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రమేష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో యునాని మెడికల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సరిత, నేచురోపతి నిపుణురాలు అశ్విని,యోగ ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీ,సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ






**ప్రజాపక్షం/మునగాల:** ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానంతో వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారని రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవ పోస్టర్‌ను సర్పంచ్ చల్లా గురవయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నిత్య జీవితంలో యోగా, ప్రకృతి ఆధారిత ఆరోగ్య పద్ధతులు, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మనకు మనమే కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ దుర్మిల, ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్ బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జెట్టి వీరారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బోళ్ల ప్రతాపరెడ్డి, వార్డు మెంబర్ రమనబోయిన రమేష్, కుమ్మరి వెంకన్న, జానిపాషా, ఆయుర్వేద ఫార్మసిస్ట్ శ్రీదేవి, యోగా ఉపాధ్యాయులు సిహెచ్ భవాని, ధనవీర్ పాల్గొన్నారు.

**ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేసిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ రవినాయక్**

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను సోమవారం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవినాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన ప్రజలను చికిత్స విధానంపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం 11వ అంతర్జాతీయ అయుర్వేద దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్మిల, ఫార్మసిస్ట్ శ్రీదేవి, యోగా ఉపాధ్యాయులు సిహెచ్ భవాని, దనవీర్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రయోజనాలు



**ప్రజాపక్షం/మునగాల:** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ నివేదిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, పంటల్లో నానో యూరియా, నానో డిఏపి పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పంట అవసరాలను అనుగుణంగా జీవ ఎరువులు, సేంద్రియ కషాయాలు, పంట అవశేషాల వినియోగం, అంతర పంటలు, పంట మార్పిడి వంటి పద్ధతుల ను అవలంభించాలని సూచించారు. కెవికె శాస్త్రవేత్త కిరణ్ మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించడంతోట పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ సంచాలకులు పి.ప్రశాంతి, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇఫ్‌కో జిల్లా అధికారి వెంకటేష్, కోరమండల్ ఏరియా మేనేజర్ తిరుమలరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామ్మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మల్టీ డే ధర్నా కార్యక్రమాన్ని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య, యల్క సోమయ్య గౌడ్, కొత్తపల్లి శివకృష్ణ, లకావత్ బాలాజీ నాయక్, గంటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులు

**ప్రజాపక్షం/నడిగూడెం:** కోదాడ నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ ఐ క్రీడలు సోమవారం మునగాల మండల కేంద్రంలో నిర్వహించారు. 8 మండలాలకు చెందిన క్రీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బాలికలు పలు క్రీడల్లో ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీల్లో బాలికలు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. షారోనిపుష్ప, అవంతిక అండర్17 విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో విఘ్నేశ్వరి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను నిర్వాహకులు అభినందించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.



## బీర్ల అయిలయ్య దంపతుల పూజలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** స్థానిక మంచిరేవుల గ్రామంలో వెలసిన ప్రసిద్ధ మాచిలేశ్వర్ శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన సతీమణి బీర్ల అనితతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ దంపతులకు ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో బీర్ల అయిలయ్య దంపతులు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రాలను అందించి, వేదాశీర్వచనం జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ స్వామివారి దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## కెసి గుప్తా ఆశయ సాధనలో శ్రీవాసవి రక్షణ కవచం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఆనాడు వాసవి క్లబ్ స్థాపించి ఎంతోమంది పేదలకు సహకారం అందించిన స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా (కెసి గుప్తా) ఆశయ సాధనలో సూర్యాపేట శ్రీవాసవి రక్షణ కవచం కూడా పనిచేస్తుందని శ్రీవాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తోప్సీ గాంధీ, కలకోట లక్ష్మయ్య తెలిపారు. సోమవారం శ్రీవాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తంతో కలిసి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఏర్పాటు చేసిన కెసి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కందిమల్ల మధుసూదన్, చల్లా సత్యనారాయణ, సోమ ప్రవీణ్ కుమార్, గుడిపాటి రమేష్, కృష్ణయ్య, తల్లాడ కృష్ణమూర్తి, వీరవెల్లి ఉమ పాల్గొన్నారు.

## చెత్తకుండీల పక్కనే చెత్త కుప్పలు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చెత్తను సేకరించేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి పక్కనే పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగామారుతున్నాయి. చెత్తకుండీల చుట్టూ ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్తకుండీలను క్రమం తప్పకుండా ఖాళీ చేయడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని,గ్రామస్తులుకోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తిమ్మాపురం గ్రామంలోని పారిశుధ్య సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





## సిఎం సహాయనిధితో నిరుపేదలకు మెరుగైన వైద్యం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కార్పొరేట్ ఆసుపత్రుల్లో తీవ్ర వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 52 మంది బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.47.65 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ మనోజ్, నాయకులు తలకొప్పుల సైదులు, జవహర్ నాయక్, కొమ్ము దాసు, శ్రీనివాస్, వెంకటరెడ్డి, దైద సురేష్, సేవా నాయక్, విజయ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో కూడిన సురక్షిత ప్రయాణమే లక్ష్యం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైల్వే ప్రయాణికులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తూ ఆస్తులను పరిరక్షించడంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని రైల్వే ఏఎస్ఐ సుబ్బారావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. నల్గొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ గౌడ్ ఆదేశాల అనుగుణంగా ఏఎస్ఐ సుబ్బారావు నేతృత్వంలో స్టేషన్ ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా ప్రయాణించేందుకు ఆర్పీఎఫ్ సిబ్బంది విరామం లేకుండా 24 గంటలు విధుల్లో నిమగ్నమై ఉంటారని తెలిపారు. ప్రయాణికులు కూడా రైల్వే ఆస్తుల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కానిస్టేబుళ్లు ఎన్కే మీనా, ఆర్. జ్యోతి, రైల్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్రాఫిక్ డిజైన్ శిక్షణ

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : క్రిస్టియన్ మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉచితంగా గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్స్ కోర్సులో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి.విజయేందర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 202627 సంవత్సరానికి ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు BCC లేదా బాప్టిజం సర్టిఫికేట్, ఆధార్, ఇంటర్ విద్యార్హత కలిగి, 1835 ఏళ్లలోపు వయసు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు,గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు ఆదాయ పరిమితి ఉండాలని తెలిపారు.దరఖాస్తులను సెప్టెంబర్ 25 లోపు కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా శివాజీనగర్‌లోని సోఫ్‌టెక్ ఎడ్యుకేషనల్ సొసైటీలో అందజేయాలని సూచించారు.వివరాలకు 9440727085 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# ప్రజావాణిలో మొత్తం 23 దరఖాస్తులు



ప్రజాపక్షం/రామన్నపేట : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజావాణి' కార్యక్రమం రామన్నపేట మండల కేంద్రంలో కొనసాగుతోంది.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇప్పటివరకు ముగిసిన నాలుగు వారాలకు గాను అన్ని శాఖల నుంచి ప్రజావాణిలో మొత్తం 23 దరఖాస్తులు రాగా, ఇందులో ఇప్పటివరకు 17 దరఖాస్తులకు అధికారులు విజయవంతంగా పరిష్కారం చూపారు. మిగిలిన 6 దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ. రాములు,తహశీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,ఎంఈవో టి. సురేందర్ రెడ్డి,ఏఈ ఏజాజ్ అలీ ఖాన్,ఎంపీఓ రఫీ,ఆర్ అండ్ బి ఏఈ బి.నవీన్,ఏపీవో పి. వెంకన్న తదితర వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొని పలు అర్జీలను స్వీకరించారు. గత నాలుగు వారాలకు గాను అన్ని శాఖలు కలుపుకొని కేవలం 23 దరఖాస్తులు మాత్రమే రావడం పట్ల పలువురు విశ్లేషకులు,స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు సరైన సమాచారం, ప్రచారం గ్రామస్థులకు చేరకపోవడం వల్లే ప్రజలు తమ సమస్యలను అధికారుల ముందుంచలేక పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులు మంజూరు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: విద్యార్థుల అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజేత డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపక బృందం విజ్ఞప్తి చేసింది. సోమవారం పట్టణంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను నేరుగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి రీయింబర్స్మెంట్ నిధులు నిలిచిపోవడంతో వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్సీ స్పందిస్తూ ఈ విషయమై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధు, అధ్యాపకులు చారి, యాదయ్య, హరి, దుర్గయ్య, రాజారాం, రాంరెడ్డి, సతీష్, వీరయ్య, బాలాజీ, సంతోష్, ప్రణవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ప్రజావాణిలో 2 అర్జీలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అందించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో శేషగిరి శర్మ సూచించారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇవి రెండూ రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీఓ మాతంగి రమేష్, మండల వ్యవసాయ అధికారి రుషేంద్రమణి, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, మండల విద్యాశాఖ అధికారి ధర్మానాయక్, అలగడప పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాస్, హాస్టల్ సంక్షేమ అధికారులు సావిత్రి, నరేష్, తరుణ్ కుమార్, హౌసింగ్ అధికారి నాగులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి మణిదీప్, విద్యుత్ ఏఈ అమర్ సింగ్, ఈసీ కళావతి, ఏపీఎం దిలీప్, లైబ్రేరియన్ సుధీర్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



**డివిజన్ స్థాయి ప్రజావాణిలో 11 ఫిర్యాదులు**

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 11 ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల్లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి సంబంధించి 3, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 2, పెద్దవూర తహసీల్దార్ కార్యాలయానికి 1, తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ కార్యాలయానికి 1, త్రిపురారం తహసీల్దార్ కార్యాలయానికి 1, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌కు 1, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్‌కు 1 దరఖాస్తు చొప్పున అందాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. జగదీశ్వర్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి. అహ్మదుల్లా, ఆదినారాయణ, భిక్షం, డిప్యూటీ తహసీల్దార్ వి. సైదిరెడ్డి, ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత షూస్, బెల్టులు పంపిణీ



ప్రజాపక్షం/నకిరేకల్ :మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత షూస్,బెల్టులను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఇన్ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మాచర్ల చంద్రకళ, ఉప సర్పంచ్ మేడబోయిన సైదులు, గాదగోని కొండయ్య,వీరార్జున్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనుకుంట్ల నవీన్‌రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ స్వజన మహేష్,వార్డు సభ్యులు స్వామి,యాదయ్య,ఉపాధ్యాయులు అనిత, శ్రీహరి,అమరలింగాచారి,వరలక్ష్మి పాల్గొన్నారు.



## నిమజ్జన ఏర్పాట్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

ప్రజాపక్షం/రామన్నపేట : వినాయక నిమజ్జనాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్,చౌటుప్పల్ డీఎస్పీ పి.మధుసూదన్ రెడ్డి సోమవారం పలు నిమజ్జన ప్రదేశాలను పరిశీలించారు. ఇంద్రపాలనగరం గ్రామంలో నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ మోలుగురి రవి, ఎస్ఐ గోపాతి సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన**

ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలం,మునిసిపాలిటీలో 23,24వ తేదీల్లో జరగనున్న వినాయక నిమజ్జనం కోసం మండలంలోని చిన్నకొండూరు బోమ్మకుంట వద్ద అధికారులు చేసిన ఏర్పాట్లను యాదాద్రిభువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ సోమవారం పరిశీలించారు.వినాయక నిమజ్జనం చేయడానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లు,అవసరమైన మరమ్మత్తు పనులు,సదుపాయా ల గురించి డిఎస్పీ పి.మధుసూధన్‌రెడ్డి,మునిసిపల్ కమీషనర్ ఎన్. వెంకటేశ్వర్లు నాయక్,సిఐ మన్మథకుమార్‌లను అడిగి తెలుసుకున్నారు.

## ఏఎమ్‌సీ కమిటీ ఏర్పాటు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇస్లాంపురం సెక్టార్, సుభాష్ నగర్2 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. సీడీపీఓ పి. వేణుగోపాల్ రావు ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రంలో ఏఎమ్‌సీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ రూపకల్పనలో ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల తల్లులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ ద్వారా వివిధ రకాల పౌష్టికాహార పదార్థాల ప్రాముఖ్యతను సూపర్వైజర్ కె. నాగమణి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చిన్నమ్మ, లత, నర్మద, ఆయా అంగన్‌వాడీ సహాయకులు మంగమ్మ, విజయ, చంద్రకళ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు, తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/నకిరేకల్ : కట్టంగూర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలను పాతిపెట్టి, నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు విమర్శించారు.కొనుగోళ్ల పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,బాధితుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రవాణా,హమాలీ పేర్లతో దందాలకు తెరలేపారని విమర్శించారు రైతుల నుంచి ధాన్యం సేకరించే క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా తూకాల్లో తేడాలు చూపుతున్నారు. హమాలీ, లారీ రవాణా ఖర్చుల పేరిట ఒక్కో బస్తాకు 10 చొప్పున,అలాగే కేంద్రాల్లో పోసిన ప్రతి ధాన్యం రాశికి రూ.5,000 నుండి 10,000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతన్నల రక్తాన్ని పిండేస్తున్న అక్రమార్కులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు.



## మండల విద్యాశాఖకు తాళం

ప్రజాపక్షం/నేరేడుగొమ్ము: నేరేడుగొమ్ము మండల ఎంఈవో(మండల ఎడ్యుకేషన్ కార్యాలయం)గత 20 రోజుల నుండి తాళం వేసి ఉంటుంది అని మండల కేంద్రంలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆరోపిస్తు న్నారు. మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న ఉపాధ్యాయులు పాఠశాలలో వివిధ పనుల కోసం ఎంఈవో కార్యాలయానికి రావడం సహజంగా జరిగే ప్రక్రియ కానీ 20 రోజుల నుండి కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్ళడం జరుగుతుందని, బిల్లులు ఆన్‌లైన్ చేయకపోవడం వలన పనులు పెండింగ్‌లోనే ఉంటున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డీజేలకు అనుమతి లేదు

ప్రజాపక్షం/నకిరేకల్ : గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా,నిబంధనల మేరకు నిర్వహించాలని కట్టం గూరు,శాలిగౌరారం ఎస్ఐలు మునుగోటి రవీం దర్,పి.బాబు సూచించారు.సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూగణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో డీజే సౌండ్ సిస్టమ్‌లు,భారీ శబ్దాలు చేసే బాక్సులకు అనుమతి లేదన్నారు.నిమజ్జ నంలో నిబంధనలు ఉల్లంఘిస్తే డీజేలను స్వాధీనం చేసు కుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంత రాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటన లకు తావులేకుండా నిర్వాహకులు,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఫార్మర్ ఐడి తప్పనిసరి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, మద్దతు ధర, ఎరువులు, పంట రుణాలు పొందడానికి రైతులు తప్పని సరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేయించుకోవాలని మిర్యా లగూడ మండల వ్యవసాయ అధికారి ఎం.రుషేంద్ర మణి తెలిపారు. సోమవారం మిర్యాలగూడలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రైతుల సౌలభ్యం కోసం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పార్వతి, నాగయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నిమజ్జనోత్సవం

ప్రజాపక్షం/అర్వపల్లి : మండల కేంద్రంలోని గోపా లపురం కాలనీవాసులు వైభవంగా వినాయక నిమజ్జనో త్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ వినాయకుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు.



## ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియూ-టీఎస్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : స్టేట్ టీచర్స్ యూని యన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టియూటీఎస్) 80 వసంతాల వైభవోత్సవ పోస్టర్‌ను నల్లగొండ జిల్లా విద్యాధికారి పి.సుశీంధర్ రావు సోమవారం ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ 80 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూటీఎస్ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఎస్టీయూటీ ఎస్ ఎంతో కృషి చేసిందని కొనియాడారు.కాళోజీ నారాయణరావు,ప్రొఫెసర్ జయశంకర్,వి.పి.రాఘ వాచారి వంటి మహనీయులు నాయకత్వం వహిం చిన ఈ సంఘం నైతిక విలువలకు కట్టుబడి పనిచే సిన ఉపాధ్యాయ సంఘంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవం పెంచడంలో ఎస్‌టియూటీఎస్ పాత్ర చిర స్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్టీఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కొనకంచి వీర రాఘ వులు, ఎస్‌టియూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్,రాష్ట్ర కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు అంబటి వీరనారా యణ,గంజి శివలింగయ్య,కడారు శ్రీను,యామ గాని సూర్యం,జి. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : కురుమ యువ చైతన్య సమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని రెన్సీ రెస్టారెంట్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.రాష్ట్ర అధ్యక్షుడు కుండె వెంకటేశం కురుమ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునిగా బండారు శంకర్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా చిన్నం వెంకన్న కురుమ,మందుల శేఖర్ కురుమ,ప్రధాన కార్యద ర్శిగా అన్నం శ్రీకాంత్ కురుమ, ఉపాధ్యక్షులుగా నీల యాదయ్య కురుమ,నాదిరి సత్యనారాయణ కురుమ,మందుల అంజయ్య కురుమ,చీర రవి కురుమ,కోశాధికారిగా మందుల అశోక్ కుమార్ కురుమ,కార్యదర్శులుగా మందుల వెంకటేశం కురుమ, గౌర నరసింహ కురుమ,మందుల నాగ రాజు కురుమ,సహాయ కార్యదర్శులుగా ఆదె మల్లేశం కురుమ,కనకాల నరసింహ కురుమ, అచ్చిన శ్రావణ్ కురుమ,ప్రచార కార్యదర్శులుగా కాస రమేష్ కురుమ, వల్లూరి నరేష్ కురుమ, మిర్యాల సైదులు కురుమలను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఇద్దరు కమిటీ సభ్యులు, ఇద్దరు గౌర వాధ్యక్షులు,నలుగురు గౌరవ సలహాదారులను ఎన్నుకున్నారు.

## మహిళా రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మహిళా రైతులకు సహజ వ్యవసాయం, భూసార పరిరక్షణ, సమగ్ర సస్యరక్షణపై ప్రాయోగిక శిక్షణ అందించారు. సోమవారం మిర్యాలగూడ రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ కార్య క్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎం. రుషేంద్రమణి, బీటీఎం గిరి ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. మహిళా రైతులకు ఇప్పటికే ఉన్న ఆచరణాత్మక వ్యవసాయ పరిజ్ఞానాన్ని గుర్తించి, దానిని మరింత మెరుగుపరచడం శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. శిక్ష ణలో ప్రధాన కీటకాలు, తెగుళ్లు, మేలు చేసే కీటకా లను గుర్తించడం, పంటలను క్రమం తప్పకుండా పరిశీలించి ముందస్తు సస్యరక్షణ చర్యలు చేప ట్టడం, వేపతో పాటు ఇతర వృక్ష ఆధారిత కషా యాల తయారీ, జీవామృతం, బీజామృతం వంటి జీవ ఆధారిత ఎరువుల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన మహిళా రైతులు తమ పరిజ్ఞానాన్ని ఇతర మహిళా రైతులతో పంచుకుంటూ వనరుల వ్యక్తులుగా మారుతున్నా రని తెలిపారు.

## డబ్బులు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మాయమాటలు చెప్పి నమ్మించి తమ నుంచి డబ్బులు తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకో వాలని పానుగోతు బుజ్జి, హాస్సేన్ దంపతులు జిల్లా ఎస్పి ని కోరారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పికి వినతిపత్రం అందజే శారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన వారమని, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగి స్తున్నామని తెలిపారు.తమకు దగ్గర బంధువైన పీఏ పల్లి మండలం చింతలతండ,వడ్డిపట్లకు చెందిన రమావత్ హనుమ అనే వ్యక్తి అత్యవసరం నిమిత్తం ఐదు లక్షల రూపాయలు అప్పుగా ఇవ్వమని,3 నెలల్లో తిరిగి ఇస్తానని నమ్మబలికి 2025 జూన్‌లో తీసుకున్నాడని ఆరోపించారు. మూడు నెలల తర్వాత అప్పు చెల్లించమని అడగగా దుర్భాషలా డుతూ మానసికంగా,ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.2026 మార్చిలో రమావత్ హనుమ,అతని భార్య రమా వత్ లక్ష్మి,అల్లుడు లావుడి సురేష్ ఊరైన జాగ్రం తండాకు వచ్చారని తెలిసి అక్కడికి వెళ్లి బాకీ గురించి అడగగా చంపుతామని బెదిరించారని తెలి పారు.ఈ విషయంపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగాఎస్ఐ యం.లక్ష్మయ్య, ఏఎస్ఐ రాములు నాయక్,అసిస్టెంట్ రైటర్ సైదా లు స్పందించలేదని,రమావత్ హనుమ భార్యకు బంధువులు కావడంతో వారికి అనుకూలంగా తమపై కేసు నమోదు చేశారని ఆరోపించారు. దిని పై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.



## ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : వినియోగదారులు చల్లటి లస్సీతో పాటు వివిధ రకాల ఐస్‌క్రీమ్‌లు, రుచికరమైన బటర్ మిల్క్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను సేవించాలని నగర మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.సోమవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లస్సీ కేంద్రాన్ని మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1986 నుంచి రుచికరమైన పానీయాలు, మధుర మైన అనుభూతులకు చిరునామాగా నిలిచిన లస్సీ సంస్థ ఆధ్వ ర్యంలో ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. లస్సీ షాప్ వ్యవస్థాపకులు ఎర్రబోతు అశోక్ రెడ్డి మాట్లా డుతూ.. పట్టణ ప్రజలకు లస్సీతో పాటు చల్లటి పానీయాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని రమేష్,కార్పొరేటర్ అల్లి సుభాష్ చంద్రబోస్,లయన్స్ క్లబ్ గవర్నర్ సంతోష్ కోడె,పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


## ఎయిడ్స్ నివారణకు కళారూపాలతో చైతన్యం



ప్రజాపక్షం/నకిరేకల్: ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కళాబృందం కళారూపాలతో చైతన్యం రగిలిం చింది. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వారం కొప్పోలు,కేతేపల్లి,సూర్యాపేట ప్రాంతాల్లో గ్రామ సెంటర్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో జిల్లా ప్రోగ్రాం అధికారి సుధాకర్ పర్యవేక్షణలో అభినవ ఆర్ట్స్ అకాడ మీకి చెందిన పరమేష్ జానపద కళాబృందం సభ్యులు పల్లెసుద్దులు, నాటికలు, వివిధ కళారూపాల ద్వారా హెచ్ఐవీపై అవగాహన కల్పించారు.హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది.. నివారణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,సుఖవ్యాధులు,టోల్‌ఫ్రీ నంబర్ 1097 ప్రాము ఖ్యత,బెరక్‌ఫ్రీ క్యూఆర్ కోడ్ తదితర అంశాలను ప్రజలకు వివరిం చారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎం.లింగస్వామి, బృందం టీమ్ లీడర్ పరమేష్,లింక్ వర్కర్లు రజిత,నర్సింహా,నాగేం దర్,సతీష్,శైలజ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సేవా భావానికి నిదర్శనం రక్తదానం : వర్షిత్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :రక్తదానం అనేది సేవా భావానికి నిదర్శనమని,యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండా లని డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు.ప్రధాని మోదీ 25 ఏళ్లుగా ప్రజాసేవలో కొనసాగుతున్నా రని,ఆయన స్ఫూర్తితో యువత సేవా కార్యక్రమాలు చేపట్టడం అభి నందనీయమన్నారు. రక్తదానం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపా డవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్,అభియాన్ కన్వీనర్ నూకల నారాయణ రెడ్డి,బీజేపీ జనరల్ సెక్రటరీ పోతపాక లింగస్వామి,పట్టణ అధ్య క్షులు మిరియాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో దేవరకొండ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ సర్పంచ్‌ల సమస్యలు, మహిళ సమాఖ్య భవనాల నిధులు, సిసి రోడ్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లులు, జిడిపిడి చేసిన కూడా నిధులు విడుదల కావటం లేదని కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

## ముస్లీం, మైనార్టీ నూతన కమిటీకి సన్మానం



**ప్రజాపక్షం/డిండి;** నూతనంగా ఎన్నికైన డిండి గ్రామ ముస్లీం, మైనార్టీ కమిటి అధ్యక్షులు ఎంఎ. ఖలీమ్, కార్యదర్శి ఎండి. షబ్బీర్, ఉపాధ్యక్షులు ఎండి. రషీద్, చాంద్‌పాషా, సహాయ కార్యదర్శి ఎండి. అబ్దుల్, కోశాధికారి ఎండి. సోహెల్‌లకు నూతనంగా ఎన్నికైన యూత్ కమిటి అధ్యక్షులు ఎండి. నసీర్, ఉపాధ్యక్షులు ఎండి. అవేస్, ఎండి. ఆఫ్నాన్, కోశాధికారి మహరాజ్, కార్యదర్శి సిరాజ్, సహాయ కార్యదర్శి సమీర్‌లకు గౌరవ అధ్యక్షులు ఉమర్ ఆధ్వర్యంలో సోమవారం డిండి షాదీఖానాలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజలు, గ్రామ ముస్లిం, మైనార్టీలు పాల్గొన్నారు.

## మొక్కలను కాపాడాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గీత కార్మికులు మొక్కలను కాపాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ చెరువు సమీపంలో ఈత మొక్కలను నాటి మాట్లాడారు. తాటి, ఈత వనంలను ఎక్కువ మొత్తంలో నాటి గీత కార్మికులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు రవి, ఏపిఓ రవి, గీత సొసైటీ అధ్యక్షులు సైదులు, టిఏ ఏకస్వామి, హెడ్ కానిస్టేబుల్ జావేద్ పాల్గొన్నారు.

## పోషణాహారాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** అంగన్వాడి కేంద్రంలో అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బానోత్ కవిత కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తిరుమలగిరిలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీ బాలింత, పిల్లలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ బాలింతలకు పోషకాహారం పై సూచనలు, అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.

# నిదానపల్లి పైలెట్ గ్రామంగా సమగ్ర భూ రీ-సర్వే

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూ రీసర్వే కార్యక్రమం సోమవారం రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నారపాక మాధవి యాదయ్య, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు,ప్రతి ఎకరా భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి రైతులకు భరోసా కల్పించేందుకే ఈ రీసర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులందరూ సహకరించి తమ భూముల పత్రాలతో సర్వేలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మండల అధికారులు ఆర్ఐ శోభ, సర్వేయర్ సోనీ,జూనియర్ అసిస్టెంట్ సుగుణాకర్,జీపీఓ లక్ష్మీదేవి,లైసెన్స్ సర్వేయర్ నవీన్ మరియు గ్రామానికి చెందిన రైతులు బొడిగ రంగయ్య,గుత్తా సుధాకర్ రెడ్డి, కడారి ఆంజనేయులు,వర్కల రవి,వర్కాల చంద్రయ్య, నారపాక రమేష్,నారపాక రాజు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



**ప్రజాపక్షం/నాంపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ రామకృష్ణ శర్మ,తహసీల్దార్ అంబటి ఆంజనేయులు అన్నారు.సోమవారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ రోజు ఒక దరఖాస్తు వచ్చిందని అధికారులు తెలిపారు.స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నాంపల్లిలో డిగ్రీ కళాశాల,మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలి ప్రజావాణిలో వినతి

పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండల కేంద్రంలో నూతన డిగ్రీ కళాశాల,మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.సుదూర ప్రాంతాల్లో డిగ్రీ కళాశాలలు ఉండటం వల్ల సుమారు 500 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పైచదువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గిరి స్వామి,9వ వార్డు మెంబర్ కోర శేఖర్,అడ్వకేట్ కోరి కిషన్, పెరుమండ్ల రఘు,కోరె దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టికెట్ కేటాయింపు కోసమే బిఆర్ఎస్ బల నిరూపణ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఆలేరు అసెంబ్లీకి రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ టికెట్ కోసం నలుగురు కొట్లాడుతున్నట్లు, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముందు బల నిరూపణ చేస్తే టిక్కెట్ కేటాయిస్తాడనే ఆరాటంతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించిన వ్యక్తులను బిఆర్ఎస్‌లో మళ్లీ మళ్లీ చేర్చుకుంటూ డ్రామాలు చేస్తున్నారని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు.ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు హెల్త్ మినిస్టర్ గా, నీటిపారుదల



శాఖ మంత్రిగా ఉండి ఆలేరు నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లు నెమ్మాని సుబ్రమణ్యం,నమిలే మహేందర్ గౌడ్, ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ లు గంధమల్ల అశోక్, చీర శ్రీశైలం,మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధార్ గౌడ్,స్థానిక సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 1.10 లక్షలతో మంచినీటి సదుపాయం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్‌అరుణ దంపతుల దాతృత్వం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతుల కుమార్తె అల్లుడు గాయత్రి, సంతోష్‌ల కుమార్తె వేదాన్సి జన్మదినం సందర్భంగా రూ. 1.10 లక్షలతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 50వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు అందజేస్తానని ప్రకటించారు. మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి క్రీడా సామాగ్రి కొనుగోలుకు 20వేల రూపాయలు విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు శ్రీకాంత్, యారవ లక్ష్మి, కొణతం మంజుల, తాళ్ల లావణ్య, శ్రీనివాస్, ఎండి కలీం, బొలిశెట్టి లక్ష్మి నారాయణ, వింజమూరి వెంకటమ్మ పాల్గొన్నారు.





## మా భూమిని చూపించాలని వినతి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** గాంధీనగర్ గ్రామానికి చెందిన ముస్లీంల ఖబరిస్థాన్ కోసం కేటాయించిన రెండు ఎకరాల భూమిని చూపించాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఓ, తహశీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి గ్రామ శివారు 349 సర్వే నంబర్‌లో 3.19 ఎకరాల స్థలంలో 2018 జూన్‌లో గాంధీనగర్ గ్రామ ముస్లీంల కోసం ఖబరిస్థాన్ కోసం 2 ఎకరాల స్థలాన్ని, క్రిస్టియన్‌ల కోసం 1.19 స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు గుర్తు చేశారు. ఆ సమయంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా భూమి చుట్టూ ప్రహరీ గోడ కట్టలేకపోయామన్నారు. ప్రస్తుతం అట్టి స్థలంలో శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్ వారు ఆ స్థలం మాదంటూ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మాకు కేటాయించిన స్థలం మాకు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జలీల్, మహ్మద్ రహమాన్, షేక్ రఫీ, షేక్ నజీర్, అబ్దుల్ నబీ, ఎండి నయీం, మహ్మద్ రహీం, రసూల్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

## రైతుల పంటలను కాపాడాలి



**ప్రజాపక్షం/డిండి;** డిండి ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో సాగు చేస్తున్న సుమారు 12వేల ఎకరాల వరి పంటను కాపాడేందుకు కేఎల్ఐ(కల్వకుర్తి ఎత్తిపోతల పథకం) ద్వారా డిండి ప్రాజెక్టులోకి నీటిని తరలించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం డిండి మండల కేంద్రంలో మండల తహశీల్దార్ శ్రీనివాసగౌడ్, ఇరిగేషన్ డిఈలకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణలు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు కీలకమైన దశలో నీటి అవసరం ఉందని, సమయానికి సాగునీరు అందకపోతే వేలాది ఎకరాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింకారు సైదాజీ, బిజెపి నాయకులు కందుకూరు సర్పంచ్ కొండల్, అమృత్, భాస్కర్, గణేష్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చిన్ననాటి మిత్రుడు అకాల మరణం చెందిన తమ బాల్య మిత్రుడు బర్కం అంజయ్య కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బర్కం అంజయ్య గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.దీంతో అతని కుటుంబం ఇబ్బందుల్లో పడింది.పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు స్పందించి రూ.70,100 నగదును సోమవారం కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాకి సుందరయ్య,ఆనగంటి వెంకటేష్,మాటూరు రవి,నందగిరి లింగస్వామి,బొడిగే మహేష్,అవిశెట్టి అశోక్,పబ్బు లింగస్వామి,చుక్క రమేష్,లగ్గోని లింగస్వామి,బర్రె శ్రీను పాల్గొన్నారు.



# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణనాథుడిని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీకి భగత్ సింగ్ యూత్ సభ్యులు, స్థానికులు ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.



**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి** :శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ప్రతిష్టించిన వివిధ గణపతి మండపాలను ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని వాసవి భవన్,స్నేహమిత్ర యూత్,ఛత్రపతి యూత్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను ఎమ్మెల్యే దర్శించుకున్నారు.అనంతరం స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాయం శ్యాంసుందర్ రెడ్డి, బత్తుల ఉషయ్య గౌడ్,పుల్లెంల అచ్చాలు గౌడ్,సర్పంచ్ జెరిపోతుల భరత్ గౌడ్,ప్రజ్ఞాపురం సతీష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్** : వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నకిరేకల్‌లోని కనకదుర్గాదేవి ఆలయం,యువసేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలోని వినాయక మండపం, 2వ వార్డు, 10వ వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ** :మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బురుగు నాగరాజు గుప్త బుజ్జి గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ పూజారి మూర్తి,మిర్యాల రఘురాములు,మంచుకొండ రాంబాబు, మంచుకొండ కనకదుర్గపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : సూర్యాపేట పట్టణంలో గణేష్ నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో అందరికి ఆదర్శంగా నిర్వహించుకుంటున్నారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. లయన్‌వాడీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి మాట్లాడారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సోమవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి కీర్తిశేషులు సోమగాని రమణయ్య, కమల దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదా కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ ఎండి షఫీఉల్లా, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గండూరి రమేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం**:మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా ఎంపీడీవో విజయ్ కుమారి,ఎస్ఐ నరేష్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ,మాజీ ఎంపీపీ సలహా దారుడు అనుముల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ పూజాకార్యక్రమంలోటిపిసిసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మూసి రోడ్డుకు చెందిన ఏలే రామ్మోహన్ గుండె చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని సోలిపేట రాముని తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వార్డు మెంబర్ ధీరావత్ స్వామి నాయక్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడినిదర్శించుకునేందుకువచ్చినభక్తులకుఅన్నప్రసాదాన్ని వడ్డించారు.






**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండల కేంద్రంలోని ట్యాంక్ బజార్ నందు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా స్వామి వారి వద్ద ఉన్న లడ్డు, పెన్ను పుస్తకంను కమిటి సభ్యులు వేలంపాట నిర్వహించారు. లడ్డూను రూ.16,600లకు ఉస్తెల సుధాకర్ రెడ్డి దంపతులు, పెన్ను, పుస్తకమును వీరంరెడ్డి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.5వేలకు పాట పాడారు. అనంతరం డప్పులు, కోలాటాల నడుమ స్వామి వారిని ఊరేగింపుగా తీసుకవెళ్లి నిమజ్జనం చేశారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు పూర్తి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని రాయినిగూడెంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ నాగుల వాసుపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్ అన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కుమ్మరి బజార్‌లో అడ్డా యూత్, కెబి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని 13వ డివిజన్ విద్యుత్ నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి,డిఎస్‌పి శివరాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన వితరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి,కాలనీ ఇన్‌చార్జి కంచరకుంట్ల వెంకట్ రెడ్డి,కత్తుల రాంబాబు,పాలాటి సంపత్, చెరుపల్లి శ్రీను,నాగరాజు,రాజు,బొజ్జ వెంకన్న పాల్గొన్నారు.





## దశదిన కర్మలో పాల్గొన్న ఆర్టీఐ కమిషనర్ అయోధ్యరెడ్డి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ ఆకుల రాజ్ కుమార్,తమ్ముడు ఆకుల భాస్కర్ ఇటీవల మరణించాడు. కాగాసోమవారం రోజున జరిగిన భాస్కర్ దశదిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ సర్పంచ్ పడాల చంద్రం, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, ఆలేరు ఎమ్మెల్యే పిఆర్వో ఆదిమూలం సురేష్, తుర్కపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం రవి, రిపోర్టర్‌లు ఆకుల శ్రీనివాస్, చాంద్ పాషా, కొండల్ పాల్గొని నివాళులర్పించారు.

## నాసిరకం రోడ్డు పనులపై గ్రామస్తుల ఆగ్రహం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : రోడ్డు విస్తరణ పనుల్లో ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నారని, నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపిస్తూ నల్గొండ మండలం ముషంపల్లి గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి నష్టం జరుగుతోందన్నారు. బ్రిడ్జి వంతెన నిర్మాణంలో నాసిరకం పనులు చేపడుతూ చెరువు మట్టి వాడుతున్నారని ఆరోపించారు. రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకుని నాణ్యమైన పనులు చేపట్టేలా చూడాలని కోరారు.వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామస్తులు శ్రీను,జి.సందీప్,రవి,ఊషయ్య,కె.యాదయ్య,రాములు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమ్మాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన సందర్భంగా సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఝాన్సీ, మండల విద్యాధికారి బాలు నాయక్, గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు భూపతి శ్రీనివాస్, సైదులు, సంధ్యారాణి పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం చిరస్మరణీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ఉద్యమ దిక్సూచి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత నడుం బిగించి కృషి చేయాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు బాసాని గిరి రజక, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు ఎండీ మహమూద్, బీసీ యువజన నాయకుడు చిలుకూరి వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




బీసీ భవన్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లలమర్రి రవికుమార్, వ్యవస్థాపక కన్వీనర్ పున్న రాములు, మాజీ అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళియాదవ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన తొలిదశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ కొనియాడారు.సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ,బీసీ నాయకులు మిరియాల యాదగిరి, పద్మశాలి జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు మిర్యాల వెంకటేశం,పెండ్యాల ధనంజయ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా కుడకుడ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కండేయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మిట్ట సతీష్ కుమార్ పట్టణంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.





**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమర యోధులు, పద్మభూషణ్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట పట్టణ కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్,జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి,వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని చౌటుప్పల్ మునిసిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం 14వ వర్దంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ హజరై బాపూజీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య,మునిసిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్,చేనేత సహకార సంఘం చైర్మన్ బడుగు మోహన్ బాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ కీలకపాత్ర పోషించారని బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ 14వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ప్రజల్లోకి బలంగా తీసుకపోయిన దానిలో కీలకపాత్ర పోషించడం జరిగిందని, ఏకంగా మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చలిగంటి వెంకట్, పిట్టల భాగ్యమ్మ, కాసాని మల్లయ్య, దొంగల శ్రీను, గొర్రె రాజేష్, లాజర్, క్రాంతి పాల్గొన్నారు.





## సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రాధాన్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత నిస్తుందని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సౌకర్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పోలీస్ శాఖ నుండి సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు కేటాయించిన రెయిన్ కోట్స్‌ను ఆయన సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ సిబ్బంది అందజేసి మాట్లాడారు. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా పోలీస్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు తమ సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన గ్రామం- ఆరోగ్యకరమైన సమాజానికి నాంది

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజానికి నాంది అని గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమం [సెప్టెంబర్ 17 అక్టోబర్ 02]లో భాగంగా తాజ్‌పూర్ గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో (ఎంపియుపిఎస్) మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల తాజ్ పూర్ లో అవగాహనా స్వచ్ఛతా సేవా కార్యక్రమాలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరితో మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎఎపిసి చైర్మన్ వరిగంటి రమ్య,పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్,పాలక వర్గ సభ్యులు,ఉపాధ్యాయ బృందం,మహిళలు,ఫీల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యలపై స్పందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

## చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ వేగవంతం

**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి :** మండలంలో చేయూత పెన్షన్లకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 1113 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని ఎంపీడీఓ ఉమేష్ తెలిపారు.మండలంలో 11 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించామని,ఇప్పటివరకు 172 దరఖాస్తులకు అర్హత కల్పించామని,4 దరఖాస్తులు అనర్హతగా గుర్తించామని ఆయన పేర్కొన్నారు.మిగిలిన దరఖాస్తుల వెరిఫికేషన్‌ను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరాఫరా




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అంతరాయం లేకుండా సరాఫరా చేయడం జరుగుతుందని టిజిఎస్పిడిసిఎల్ సిఎండి జితేష్ పాటిల్ ఐఎఎస్ అన్నారు.మండలంలోని జైకేసారం గ్రామంలోని సబ్‌స్టేషన్‌ను సోమవారం సందర్శించారు.అక్కడికి వచ్చిన రైతులను,గ్రామస్తులతో నేరుగా మాట్లాడి విద్యుత్ సరాఫరాలో వస్తున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రభుత్వం చెప్పిన విధంగా విద్యుత్ సరాఫరా జరుగుతుందని చెప్పారు. లో ఓల్టేజి సమస్యలు,ఇంకా ఇతర సమస్యలు ఎవైనా వెంటనే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిరంతరం విద్యుత్ సరాఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రూరల్ జోన్ సిజిఎం యు.బాలస్వామి,ఎస్ఈ సురేష్,డిఈ మల్లికార్జున,ఎడిఈ పద్మ,ఎఈ రాజుల సతీష్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డుకు గోప్యానాయక్ ఎంపిక

**ప్రజాపక్షం/డిండి;** క్రమశిక్షణ, నిబద్ధతలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ డిండి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి పాఠశాలను జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన విద్యా కేంద్రంగా తీర్చిదిద్దిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ గోప్యానాయక్ జిల్లా ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డ్‌కు ఎంపికయ్యారు. విద్యారంగంలో గోప్యానాయక్ అందిస్తున్న అసమాన సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డు 2026 కు ఎంపికయ్యారు. గోప్యానాయక్ జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని, ఇది కేవలం లభించిన గుర్తింపు మాత్రమే కాదు. జెడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి పాఠశాలకే దక్కిన గొప్ప గౌవరం అని ఉపాధ్యాయులు, చెరుకుపల్లి ప్రజలు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం జ్ఞానజ్యోతులను వెలిగిస్తూ, మరెందరో విద్యార్ధుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకోవాలని మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు ఆశాభావం వ్యక్తం చేశారు.